క్లుప్తంగా

నాణ్యమైన విత్తనాలే కొనుగోలు చేయాలి



మాట్లాడుతున్న ఏడీఏ విజయచంద్ర

ముదిగొండ: రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలని మధిర ఏడీఏ విజయ చంద్ర అన్నారు. మేడేపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. మండలంలోని చిరుమర్రి, మేడేపల్లి, మాధాపురం, వనంవారి కిష్టాపురం, పమ్మి రైతువేదికల్లో రైతు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ వేణు, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడిగా శ్రీనివాసరావు



చింతకాని: ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడిగా రామకృష్ణాపురం గ్రామానికి చెందిన పిల్లి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి, యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

11న మధుసూదన్‌రావు స్థూపం ఆవిష్కరణ



నివాళులర్పిస్తున్న నాయకులు

వైరా: సీపీఎం నిర్మాణానికి కృషి చేస్తూనే పీడిత ప్రజల కోసం జీవితాంతం పోరాడిన ఆదర్శ కమ్యూనిస్టు నేత సంక్రాంతి మధుసూదన్‌రావు అని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి బి.వెంకట్ తెలిపారు. వైరాలోని బోడేపూడి భవన్‌లో మంగళవారం జరిగిన మధుసూదన్ సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. చివరి క్షణం వరకు ప్రజల పక్షాన పోరాడిన ఆయన ఎప్పటికీ గుర్తుండేలా లాలాపురంలో నిర్మించిన స్మారక స్థూపాన్ని ఈనెల 11వ తేదీన ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. సీపీఎం నాయకులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, చింతనిప్పు చలపతిరావు, సుంకర సుధాకర్, సంక్రాంతి రవికుమార్, బొంతు సమత, కొంగ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం



సత్తుపల్లిటౌన్: పట్టణంలోని అయ్యగారిపేట శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేకా సతీష్‌కుమార్ రెడ్డి, దివ్య దంపతులు, భవిష్య భక్తులకు అన్నదానం నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు చల్లగుండ్ల కృష్ణయ్య, నాగళ్ల ప్రసాద్, ప్రవీణ్, కొప్పుల రజిని, రాజ్యం, సుమ, శైలజ, సునీత, ప్రత్యూష, భ్రమరాంబ ఉన్నారు. అదే విధంగా మెట్టాంజనేయస్వామి ఆలయంలో గడ్డం శ్రీనివాసరెడ్డి, కవిత దంపతులు అన్నదానం నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు కాలినేని కాంతారావు, అంకమరాజు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోండి



సేవలను పరిశీలిస్తున్న ఎంఈఓ వెంకటేశ్వర్లు

వైరా: వేసవి సెలవుల్లో కూడా ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతీ మంగళవారం స్థానిక భవిత కేంద్రంలో సేవలు కొనసాగుతాయని వైరా ఎంఈఓ కె.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం వైరా భవిత కేంద్రాన్ని ఆయన సందర్శించిన ఫిజియోథెరపీ సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాక్షిక అంగవైకల్యం, నడకలో సమస్యలున్నవారు ప్రత్యేక అవసరాలు గల బాల బాలికలు, ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు వసంత, తాల్లూరి రవి, అజిత పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు మోక్షం ఎప్పుడో?

నిధులు ఉండి, టెండర్ పూర్తయినా ప్రారంభం కాని పనులు

- ఇరుకుగా రింగ్ సెంటర్, గుంతలమయంగా రోడ్డు



ఎర్రుపాలెం రింగ్ సెంటర్ (ఇన్‌సెట్) గుంతలపడ్డ రోడ్డు

ఎర్రుపాలెం: మండలకేంద్రంలో మధిర–విజయవాడ ప్రధాన రహదారిని నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులు జాప్యం అవుతుండడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విస్తరణ పనులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రూ.18 కోట్ల నిధులు మంజూరు చేశారు. పెగళ్లపాడు ఆర్వోబీ వద్ద నుంచి ఏపీ సరిహద్దు వరకు రోడ్డు విస్తరణ, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు గానూ ఈ నిధులు మంజూరు చేశారు. స్వయంగా భట్టినే శంకుస్థాపన చేయడంతో మండలకేంద్రంలోని ప్రజలు చాలా సంతోషపడ్డారు. కానీ విస్తరణ పనులకు టెండర్ ప్రక్రియ సైతం పూర్తయి నెలలు గడుస్తున్నా ఆ పనులను నేటికీ ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు ప్రారంభించలేదు. ఇదిలా ఉండగా మండలకేంద్రంలోని రింగ్‌సెంటర్ చాలా ఇరుకుగా మారింది. నాలుగు రోడ్ల కూడలి కావడంతో ఎల్లప్పుడూ వాహనాలతో రద్దీగా ఉంటుంది. దాదాపు 4 కి.మీ దూరం మేరకు ఉన్న రోడ్డు ప్రస్తుతం గుంతలమయంగా ఉంది. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.

ప్రమాదాలు తగ్గుతాయి



మధిర– విజయవాడ ప్రధాన రోడ్డుపై మండలకేంద్రంలోని రింగ్‌సెంటర్‌లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. రోడ్డు విస్తరణ పనులు, డివైడర్ల నిర్మాణాలతో ప్రమాదాలు పలు సమస్యలు తీరనున్నాయి. రింగ్‌సెంటర్‌లో ప్రయాణం కష్టంగా మారింది. డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటైతే ట్రాఫిక్ సమస్య తొలుగుతుంది.

– గద్దల శ్రీనివాసరావు, ఎర్రుపాలెం

త్వరలోనే పనులు..



మండలకేంద్రంలోని ప్రధాన రహదారి విస్తరణ, అభివృద్ధి పనుల నిమిత్తం ప్రభుత్వం రూ.18 కోట్లు నిధులు మంజూరు చేసింది. టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. కొంతకాలంగా పనుల్లో జాప్యం జరిగిన మాట నిజమే. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం.

– రాజేష్, ఏఈ, ఆర్‌అండ్‌బీ

భారమైనా అభివృద్ధి కొనసాగిస్తున్నాం

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్



ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో గోడ కడుతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కొణిజర్ల: కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే భారంగా మారినా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్నట్టు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో రూ 10.50 కోట్లతో నిర్మించనున్న పలు సీసీ, బీటీ రోడ్లు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. కొణిజర్ల నుండి పుగాకు జాలు మీదుగా తనికెళ్ల వరకు నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన, రాజ్యాతండా పంచాయతీ ప్రగతినగర్‌లో, చిన్నగోపతి, గోపవరం, కొండవనమాల, కాచారంలో సీసీ రోడ్లకు సంబంధించిన శిలాఫలకాలను ఆయన ఆవిష్కరించారు. అదేవిధంగా చిన్నమునగాలలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, వంద మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌కు, పోడు భూములలో బోర్లు, కరెంట్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ కూడా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.

ఇళ్లు బాగున్నాయా....

మండలంలోని చిన్నగోపతిలో పైలట్ ప్రాజెక్ట్‌గా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. స్వయంగా ఓ ఇంటిలో గోడ కట్టి నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడారు మొదటి బిల్లు వచ్చిందా ఎవరైనా ఇంటి బిల్లులు కోసం డబ్బులు అడుగుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మొదటి విడతగా దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, మధ్య దళారులను నమ్మి మోస పోవద్దన్నారు. నాయకులు సూరంపల్లి రామారావు వడ్డె నారాయణరావు, మాజీ ఎంపీపీ గోసు మధు, ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్‌లు జిల్లా మహేష్, సవళ్ల ముత్తయ్య, పొట్లపల్లి శ్రీనివాసరావు, గుర్రం వెంకటేశ్వర్లు, నెల్లూరి రమేష్, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, తహసీల్దార్ రాము, ఎంపీడీఓ రోజారాణి, పీఆర్ డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ కిషోర్, కట్టా ప్రదీప్ పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు



రిత్విక్ సాయి దంపతులను సన్మానిస్తున్న పోలీస్ అధికారులు

మధిర: ప్రతీ ఉద్యోగి తన విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తే తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని వైరా ఏసీపీ రెహమాన్ తెలిపారు. మధిర టౌన్ పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా పనిచేసిన ట్రెయినీ ఐపీఎస్ కొట్టే రిత్విక్ సాయి మూడు నెలల శిక్షణాకాలం పూర్తవడంతో స్థానిక రిక్రియేషన్ క్లబ్ కల్యాణ మండపంలో మంగళవారం వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రిత్విక్ సాయి దంపతులను పూలమాలలు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మధిర సీఐ మధు, ఎస్సైలు చంద్రశేఖర్ రావు, రమేష్ కుమార్, లక్ష్మిభార్గవి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న వైద్యాధికారి ప్రశాంత్

ఎర్రుపాలెం: గ్రామాల్లో బాల్య వివాహాలు నివారించడానికి ప్రజల్లో చైతన్యం తెచ్చే దిశగా ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని మండల వైద్యాధికారి ప్రశాంత్ సూచించారు. మంగళవారం మండలంలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించిన ఆశా డే సమావేశంలో ఆయన మాట్లాడారు. బాల్య వివాహాలు జరగకుండా నిరోధించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రంజిత్, కార్తీక్, అశ్విని, లక్ష్మి లోహిత, కాంతమ్మ, పద్మావతి, వెంకటేశ్వరావు, వేణుగోపాల్, లతాశ్రీ, పద్మజా రాణి, అశోక్, సాయిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సుధాకర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సర్వే నిర్వహిస్తేనే భూ సమస్యలకు పరిష్కారం

ఎర్రుపాలెం: సమగ్ర భూ సర్వేతోనే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, తక్షణమే ప్రభుత్వం సమగ్ర భూమి సర్వే చేయాలని తెలంగాణా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని భీమవరం గ్రామంలో స్థానిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన రైతులతో సదస్సులో ఆయన మాట్లాడుతూ.. భూముల సర్వేతోనే తప్ప ధరణి పేరున భూభారతి పేరు మార్చినంత మాత్రాన భూ సమస్యలు శాశ్వత పరిష్కారం కాదన్నారు. ఈనెల 19న మండలకేంద్రంలో నిర్వహించనున్న సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కమిటీ అధ్యక్షులు మద్దాల ప్రభాకరరావు, నాయకులు, నల్లమోతు హనుమంతరావు, మందడపు ప్రభాకర్, గోధుమ వెంకటేశ్వరరావు, షేక్ కరీం, కన్నెబోయిన శ్రీను, షేక్ లాలా,దివ్వెల వీరాంజనేయులు, షేక్ గాలిబ్ తదితరులున్నారు.

మరమ్మతులు చేశారు



మరమ్మతులు చేపడుతున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

ముదిగొండ: మండలపరిధిలోని న్యూ లక్ష్మీపురంలోని ప్రధాన బీటీ రోడ్డుపై మంచినీటి పైపులైన్ లీకై రోడ్డపైకి నీరు చేరి పెద్ద గుంత ఏర్పడింది. ఈ మేరకు 'సాక్షి'లో 'మరమ్మతులు చేయించరూ' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు, మంగళవారం పంచాయతీ సిబ్బందితో పైపులైన్ లీకులను సరిచేసి గుంతను పూడ్చారు.

దోస్త్ అడ్మిషన్లు ప్రారంభం

మధిర: మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025–2026 విద్యా సంవత్సరానికిగాను అడ్మిషన్లు పొందేందుకు దోస్త్ ఆన్‌లైన్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రవీంద్రారెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కళాశాలలో పీహెచ్‌డీ, నెట్, సెట్ వంటి అర్హతలతో అపార అనుభవం కలిగిన అధ్యాపక బృందం, విశాలమైన ఆవరణ, ఇండోర్ స్టేడియం, పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ, విశాలమైన తరగతి గదులు ఉన్నాయన్నారు. దోస్త్ రిజిస్ట్రేషన్‌లో ఏమైనా సమస్యలు ఎదురైతే కళాశాల టెక్నికల్ విభాగం ఆధ్వర్యంలో వాటిని పరిష్కరించి అడ్మిషన్లు సజావుగా జరిగేందుకు కృషి చేస్తారని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పరామర్శ

సత్తుపల్లిటౌన్: తల్లాడ మండలం మిట్టపల్లిలో జరిగిన గ్యాస్ లీకేజీ అగ్ని ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందిన సత్తుపల్లి మండలం రామానగరానికి చెందిన గుంట్రు ప్రిన్సి కుటుంబాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ మంగళవారం పరామర్శించారు.

గీతా మందిరంలో బ్రహ్మోత్సవ పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

సత్తుపల్లిటౌన్: పట్టణంలో శ్రీ గీతాజ్ఞాన మందిరంలో గల శ్రీపార్థసారధి స్వామివారి ఆలయంలో అధ్యాయనోత్సవ సహిత బ్రహ్మోత్సవాల పూజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాగశాల ప్రవేశం, అర్చనలు, మూర్తికుంభ, అగ్ని ప్రతిష్ఠ, నిత్యపూర్ణాహుతి, ధ్వజారోహణం, విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గుడివాడ వీరరాఘవ వెంకటేశ్వరరావు, తిరునగరి వెంకటనర్సయ్య, కొత్తూరు రాజా, ఏపూరి పురుషోత్తం, వెంకటేశ్వరరావు, రాఘవయ్య, నరేష్, శారద, లీలాకృష్ణారావు, సత్యావతి, పుష్పావతి, శంకర్‌రావు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి టీబీ పరీక్షలు

తల్లాడ: తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి మంగళవారం వైద్యాధికారి రత్న మనోహర్ ఆధ్వర్యంలో టీబీ పరీక్షలు నిర్వహించారు. నిత్యం క్షయ వ్యాధి గ్రస్తుల మధ్య విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి టీబీ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ భాస్కర్, సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, భద్రమ్మ, ఝాన్సీ, లక్ష్మీ, సురేష్, సంజీవ్‌కుమార్ పాల్గొన్నారు.

వితరణ

కారేపల్లి: మండలంలోని సింగరేణి గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన దయాలసిస్ బాధితుడు చిలుముల రాములుకు బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు, కారేపల్లి జామే మసీద్ మాజీ అధ్యక్షుడు గౌసుద్దీన్ మంగళవారం రూ.5 వేలు ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో డొంకెన రవీందర్, ఎండీ ఖలీలుల్లాఖాన్, తాళ్లూరి కోటి, భూక్యా చందూనాయక్ పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేసిన ఆశావర్కర్లు



నోటీస్ అందజేస్తున్న ఆశావర్కర్లు

కారేపల్లి: స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మిక చట్టాల రద్దును నిరసిస్తూ ఈనెల 20న కార్మిక సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపు మేరకు కారేపల్లి మండల ఆశవర్కర్లు మంగళవారం మండల వైద్యాధికారి సురేష్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ నరేంద్ర మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం స్కీం వర్కర్ల కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కల్పించటం లేదని, క్షేత్ర స్థాయిలో వైద్య సేవలు, వైద్య సర్వేలు నిర్వహిస్తున్న ఆశ వర్కర్ల పట్ల వివక్షత వీడాలని డిమాండ్ చేశారు. ఎల్లబోయిన రాధ, జంగా కళ్యాణి, పద్మ, రాజేశ్వరి, ఆదెర్ల దేవకరుణ, సీహెచ్ పుష్పలత, ఈశ్వరీ, మంగ, కుమారి, సరస్వతి, చంద్రమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూరు: ఈ నెల 20న జరిగే సమ్మెకు సంబంధించిన నోటీసును ఆశావర్కర్లు వైద్యాధికారి బి.రాములకు అందజేశారు. ఆశావర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఇనపనూరి అనురాధ మాట్లాడుతూ.. కార్మిక వర్గంపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపటానికి ప్రయత్నిస్తుందన్నారు. విజయ, స్వాతి, రజిత, రజిని, భవాని, మౌనిక, అరుణ పాల్గొన్నారు.

సహాయపడడంలోనే సంతృప్తి



హైమావతిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్: నిరుపేదలు, ఆదపలో ఉన్నవారికి సహాయ పడటంలోనే సంతృప్తి లభిస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మానవ హక్కుల పరిరక్షణ ప్రజాసమితి ఆధ్వర్యాన పలువురికి సేవారత్న పురస్కారాలను అందించారు. గత 25 ఏళ్లుగా తమ కుమార్తె ఆషా పేరిట స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకురాలు పోలిశెట్టి హైమావతిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తోట సుజలరాణి, సీఐ టి.కిరణ్, సిహెచ్.బాల్‌రెడ్డి, ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను వినియోగించుకోండి



మాట్లాడుతున్న తహసీల్దార్ చందర్

బోనకల్: భూ భారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పున్నం చందర్ కోరారు. మండలంలోని తూటికుంట్ల గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి 92 దరకాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. భూసమస్యలు ఉన్న ప్రతీ ఒక్క రైతు సదస్సులను ఉపయోగించుకోవాలన్నారు.

అక్రమ వలసదారులను పంపించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వైరా: దేశంలో అక్రమంగా ప్రవేశించి నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ దేశస్తులు రోహింగ్యాలను దేశం నుంచి వారి ప్రాంతాలకు పంపించివేయాలని కోరుతూ బీజేపీ నాయకులు మంగళవారం వైరా ఏసీపీ ఎం.ఏ.రహమాన్, తహసీల్దార్ కేవీ.శ్రీనివాస్‌లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ టౌన్ అధ్యక్షుడు మనుబోలు వెంకటకృష్ణ, వైరా రూరల్ అధ్యక్షుడు దోసపాటి కల్యాణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ: అక్రమ వలసదారులను గుర్తించి తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్‌లలో వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు

ఎర్రుపాలెం: మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై శాఖాపరంగా ఉక్కుపాదం మోపుతామని ఎస్సై ఎం.రమేష్‌కుమార్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇసుక, గ్రావెల్‌ను అక్రమ రవాణా చేసే అక్రమార్కులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలో శాంత్రి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలన్నారు.

అకాల వర్షంతో ఉరుకులు, పరుగులు



వైరా మార్కెట్‌లో ధాన్యం బస్తాలపై పట్టాలు కప్పుతున్న రైతులు

వైరా: ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమవుతున్న తరుణాన, మంగళవారం కురిసిన అకాల వర్షం రైతులను మరింత ఆందోళనకు గురిచేసింది. వైరాలో మంగళవారం సాయంత్రం 40నిమిషాలకు పైగా కురిసిన వర్షంతో మార్కెట్‌లోని ధాన్యం తడకుండా కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడ్డారు. మరోపక్క కాంటా అయిన ధాన్యం బస్తాలను లారీల్లోకి ఎత్తేందుకు హమాలీలు ఇబ్బంది పడాల్సి వచ్చింది.

వైరారూరల్: వైరాలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులకు భారీ వృక్షాలు జాతీయ రహదారిపై నేలకూలాయి. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడడంతో పోలీసులు జేసీబీల సాయంతో చెట్లను రాకపోకలు క్రమబద్ధీకరించారు. అలాగే, పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకూలగా, గండగలపాడులోని ఆర్సీఎం చర్చి రేకులు ఎగిరిపోయాయి. అంతేకాక కేజీ సిరిపురం, పూసలపాడు, గొండ్లపాలెం, నారపునేనిపల్లి, విప్పలమడక, గరికపాడు, లింగన్నపాలెం, దాచాపురంల్లో ధాన్యం తడిసిముద్దయింది.

కొణిజర్ల: కొణిజర్ల మండలంలో మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. చిరు జల్లులతో మొదలైన వర్షం ఒక్కసారిగా పెరగడంతో కొణిజర్ల, తనికెళ్ల, గుబ్బగుర్తి, తీగలబంజర, పెద్దమునగాలలో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసింది. కొణిజర్లలోని రైస్ మిల్లుకు ట్రాక్టర్‌లో తీసుకొచ్చిన ధాన్యం బస్తాలు కూడా తడిశాయి. తనికెళ్ల విజయ కాలేజీ వద్ద చెట్ల కొమ్మలు తీగలపై పడడంతో సరఫరా నిలిచిపోయింది.



కాంటాలు వేసిన బస్తాలను లారీలో ఎక్కిస్తున్న హమాలీలు

తల్లాడ: తల్లాడలో ఉరుములు, మెరుపులతో పాటు గాలివానతో రైతులకు నష్టం వాటిల్లింది. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ఉంచిన ధాన్యం కాపాడుకునేందుకకు పరుగులు తీశారు. అప్పటికే మల్లవరం, తెలగవరం, రేజర్ల, అన్నారుగూడెం, మిట్టపల్లి గ్రామాల్లో ధాన్యం రాశుల కిందకు నీరు చేరింది. మామిడి తోటల్లో కాయలు రాలిపోయాయి.



కొణిజర్ల : తనికెళ్లలో తడిసిన ధాన్యం



వైరారూరల్: వైరా రింగ్‌రోడ్డులో కూలిన వృక్షం



వైరారూరల్ : కేజీ సిరిపురంలో...